विभागीय II अनुभाग
राजभाषा खण्ड

रजिस्ट्री सं. डि २२१
Registered No. D. 221
రిజిస్ట్రి సంఖ్య డి. 221

मूल्य : ५.०० रुपये
Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | गुरुवार | ४ जुलै 1991/१३ आषाढ १९१३ शका | खंड ६ |
| No. 2 | New Delhi | Thursday | 4th July, 1991/13th Ashadh, 1913 Saka | Vol.-6 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | గురువారము | 4 జూలై, 1991/13 ఆషాఢ, 1913 శక | సంపుటము-6 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 26th March, 1990/5 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely:-

(1) The Provincial Small Cause Courts Act, 1887 (Act 9 of 1887), (2) The Arbitration Act, 1940 (Act 10 of 1940), (3) The Prevention of Food Adulteration Act, 1954 (Act 37 of 1954), (4) The Indian Partnership Act, 1932 (Act 9 of 1932), (5) The Railway Property (Unlawful Possession) Act, 1966 (Act 29 of 1966) and (6) The Transfer of Property Act, 1882 (Act 4 of 1882) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative Texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయ పాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూ ఢిల్లీ, 26 మార్చి, 1990/5 చైత్ర 1912 శక

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ప్రొవిన్షల్ స్మాల్ కాజ్ కోర్టుల యాక్టు, 1887 (1887లోని 9వ చట్టము), (2) ఆర్బిట్రేషన్ యాక్టు, 1940 (1940లోని 10వ చట్టము), (3) ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టరేషన్ యాక్టు, 1954 (1954లోని 37వ చట్టము), (4) ఇండియన్ పార్ట్నర్ షిప్ యాక్టు, 1932 (1932లోని 9వ చట్టము), (5) రైల్వే ప్రాపర్టీ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1966 (1966లోని 29వ చట్టము) మరియు (6) ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్టు,

1882 (1882లోని 4వ చట్టము) లయొక్క తెలుగు అనువాదములు, రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావింప వలెను.

# రైల్వే ఆస్తి (శాసన విరుద్ధ స్వాధీన) చట్టము, 1966

## (1966 లోని 29వ చట్టము)

(16 సెప్టెంబరు, 1966)

రైల్వే ఆస్తిని శాసనవిరుద్ధముగా స్వాధీనమునందు కలిగియుండుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరింపుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదునేడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

1. (1) ఈ చట్టమును రైల్వే ఆస్తి (శాసన విరుద్ధ స్వాధీన) చట్టము, 1966 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప:— నిర్వచనములు.

(ఏ) "బలము" అనగా రైల్వే సంరక్షణ బలపు చట్టము, 1957, యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన రైల్వే సంరక్షణ బలము అని అర్థము; 1957లోని 23వ చట్టము.

(బీ) "బలమునందలి సభ్యుడు" అనగా బలములో నియమింపబడి ఉన్నతాధికారికానట్టి వ్యక్తి అని అర్థము;

(సీ) "బలమునందలి అధికారి" అనగా బలములో నియమింపబడి, సహాయక సబ్-ఇన్‌స్పెక్టరు హోదా కలిగిన మరియు అంతకుపై హోదా కలిగిన అధికారి అని అర్థము, ఇందులో ఉన్నతాధికారి చేరియుండును;

(డీ) "రైల్వే ఆస్తి" అను పదపరిధిలో రైల్వే యాజమాన్యమునకు చెందిన, లేక దాని అధీనమునందుగాని స్వాధీనమునందుగాని ఉన్న ఏవేని సరుకులు, డబ్బు, లేక విలువైన సెక్యూరిటీ, లేక జంతువు చేరియుండును;

(ఈ) "ఉన్నతాధికారి" అనగా రైల్వే సంరక్షణ బలపు చట్టము, 1957, యొక్క 4వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన అధికారులలో ఎవరైనను అని అర్థము, ఈ పదపరిధియందు బలము నందు ఉన్నతాధికారిగ కేంద్ర ప్రభుత్వము నియమించిన ఏ ఇతర అధికారియైనను చేరియుండును; 1957 లోని 23వ చట్టము.

(ఎఫ్) ఈ చట్టములో ఉపయోగింపబడి నిర్వచింపబడనట్టివై, భారత రైల్వేల చట్టము, 1890 లో నిర్వచింపబడిన పదములు మరియు పదబంధములకు ఆ చట్టములో వాటివాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండును. 1890 లోని 9వ చట్టము.

3. దొంగిలింపబడినదని, లేక శాసనవిరుద్ధముగ పొందబడినదని సహేతుకముగ అనుమానింపబడు ఏదేని రైల్వే ఆస్తిని స్వాధీనము నందుంచుకొనినట్లు కనుగొనబడిన లేక రుజువు పరచబడిన వారెవరైనను, ఆ రైల్వే ఆస్తి శాసన సమ్మతముగ తన స్వాధీనములోకి వచ్చినట్లు రుజువు పరచిననే తప్ప,— రైల్వే ఆస్తిని శాసన విరుద్ధముగ స్వాధీనము నందు కలిగియున్నందుకు శాస్తి.

(ఏ) మొట్టమొదటిసారి చేసిన అపరాధమునకు ఐదు సంవత్సరముల దాక ఉండగల కారావాసముతో, లేక జుర్మానాతో, లేక రెండింటితో శిక్షింపబడుదురు, న్యాయస్థానపు తీర్పులో ప్రత్యేకమైనట్టి తగిన కారణములు పేర్కొనబడనిచో, అట్టి కారావాసము ఒక సంవత్సరము కంటే తక్కువ ఉండరాదు, అట్టి జుర్మానా వేయిరూపాయల కంటే తక్కువ ఉండరాదు.

(బి) రెండవసారి లేక ఆ తరువాత చేసిన అపరాధమునకు అయిదు సంవత్సరముల దాక ఉండగల కారావాసముతోను, జుర్మానాతో కూడను శిక్షింపబడుదురు, న్యాయ స్థానపు తీర్పులో ప్రత్యేకమైనట్టి తగిన కారణములు పేర్కొనబడనిచో, అట్టి కారావాసము రెండు సంవత్సరముల కంటె తక్కువ ఉండరాదు, అట్టి జుర్మానా రెండువేల రూపాయల కంటె తక్కువ ఉండరాదు.

అపరాధముల పట్ల మౌనానుకూలత చూపినందుకు శిక్ష.

4. ఏదేని భూమి లేదా భవనము యొక్క సొంతదార్మైనను, ఆక్రమణదార్మైనను, అట్టి సొంతదారు లేదా ఆక్రమణదారు యొక్క ఏజెంటుగా ఆ భూమి లేదా భవనము యొక్క నిర్వహణ బాధ్యతగల ఏ వ్యక్తియైనను, ఈ చట్టపు నిబంధనలకు విరుద్ధమగు అపరాధము చేయబడుటకు బుద్ధిపూర్వకముగా మౌనానుకూలత చూపినచో, అయిదు సంవత్సరముల దాక ఉండగల కారావాసముతో, లేక జుర్మానాతో లేక రెండింటితో శిక్షింపబడును.

చట్టము క్రింది అపరాధములు సంజ్ఞేయము కావు.

5. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింది అపరాధము ఏదియు సంజ్ఞేయమైనది కాదు.

వారంటు లేకుండ అరెస్టు చేయు అధికారము.

6. ఎవరేని ఉన్నతాధికారి గాని, బలమునందలి సభ్యుడుగాని ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధముతో సంబంధము కలిగిన, లేక అట్లు సంబంధము కలిగి యుండినట్లు సహేతుకముగ అనుమానింపదగిన ఏ వ్యక్తినైనను మేజిస్ట్రేటు నుండి ఉత్తరువు లేకుండను, వారంటు లేకుండను అరెస్టు చేయవచ్చును.

అరెస్టు చేసిన వ్యక్తులను ఏమి చేయవలెను.

7. ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధమునకుగాను అరెస్టు చేయబడిన ప్రతి వ్యక్తిని, ఆ అరెస్టు చేసినది బలమునందలి అధికారి కానట్టి వ్యక్తి అయినచో, బలమునందలి అత్యంత సమీపమున ఉన్నట్టి అధికారి వద్దకు జాప్యము లేకుండ పంపవలెను.

అరెస్టు చేయబడిన వ్యక్తులపై పరిశీలన ఎట్లు జరుపబడవలెను.

8. (1) ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధమునకుగాను ఏ వ్యక్తియైనను బలమునందలి అధికారిచే అరెస్టు చేయబడినప్పుడు, లేక 7వ పరిచ్ఛేదము క్రింద అతని వద్దకు పంపబడినప్పుడు, అట్టి వ్యక్తిపైగల ఆరోపణను గూర్చి ఆ అధికారి పరిశీలన జరుపుటకు ఉపక్రమించవలెను.

1898 లోని 5వ చట్టము.

(2) సంజ్ఞేయ అపరాధమును గూర్చి దర్యాప్తు జరుపునప్పుడు పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 క్రింద వినియోగించునట్టి అధికారములనే ఇందునిమిత్తమై బలమునందలి అధికారి వినియోగించవచ్చును, ఆ స్మృతి క్రింద అతడు లోబడియుండునట్టి నిబంధనలకే ఇతడును లోబడి యుండును;

అయితే ---

(ఏ) నిందితునిపై సరిపోవునంత సాక్ష్యమున్నదనిగాని, అతనిని అనుమానించుటకు సహేతుకమగు ఆధారమున్నదనిగాని బలమునందలి అధికారి అభిప్రాయపడినచో, అతడు, ఆ కేసులో అధికారిత కలిగిన మేజిస్ట్రేటు సమక్షమున హాజరగుటకై నిందితుని జామీనుపై విడుదలచేయవచ్చును, లేక అతనిని అట్టి మేజిస్ట్రేటు వద్దకు అభిరక్షలో పంపవచ్చును.

(బి) నిందితునిపై సరిపోవునంత సాక్ష్యము లేదనిగాని, అతనిని అనుమానించుటకు సహేతుకమగు ఆధారము లేదనిగాని బలమునందలి అధికారికి తోచినచో, అధికారిత కలిగిన మేజిస్ట్రేటు సమక్షమున నిందితుడు హాజరుకావలెనని కోరబడినచో, కోరబడినప్పుడు అట్లు హాజరగుదునని నిందితుడు బలమునందలి అధికారి ఆదేశించునట్లు జామీనుదారులతోగాని, జామీనుదార్లు లేకుండగాని బాండును నిష్పాదించిన మీదట అతనిని బలమునందలి అధికారి విడుదలచేయవలెను, మరియు కేసుయొక్క వివరము లన్నింటిని గూర్చి తన పై అధికారికి సమగ్రముగా రిపోర్టు చేయవలెను.

9. (1) ఈ చట్టపు ప్రయోజనములలో దేనికొరకైనను బలమునందలి అధికారి జరుపుచున్నట్టి ఏదేని పరిశీలనలో సాక్ష్యము నిచ్చుటకైగాని, దస్తావేజునైనను, ఏదేని ఇతర వస్తువునైనను దాఖలు చేయుటకైగాని ఏ వ్యక్తి హాజరగుట అవశ్యకమని తాను తలంచునో అతని నెవరినైనను సమను చేయు అధికారము అట్టి అధికారికి ఉండును. సాక్ష్యము నిచ్చుటకును, దస్తావేజులను దాఖలు చేయుటకును వ్యక్తులను సమను చేయు అధికారము.

(2) దస్తావేజులను, లేదా ఇతర వస్తువులను దాఖలు చేయవలెనను సమను, సమను చేయబడిన వ్యక్తి యొక్క స్వాధీనము నందలి, లేక వశమునందలి కొన్ని నిర్దిష్టమైన దస్తావేజులను, లేదా వస్తువులను దాఖలు చేయువలెననునదిగా గాని, ఫలానా తరహాకు చెందిన అన్ని దస్తావేజులనైనను, వస్తువులనైనను దాఖలు చేయవలెననునదిగా గాని ఉండవచ్చును.

(3) అట్లు సమను చేయబడిన వ్యక్తులందరు, అట్టి అధికారి ఆదేశించునట్లు స్వయముగాగాని, ప్రాధికృత ఏజెంటు ద్వారా గాని హాజరు కావలసి యుండుదురు, అట్లు సమనుచేయబడిన వ్యక్తులందరు ఏ విషయమును గురించి వారు పరీక్షింపబడుచున్నారో లేక వివరములను తెలియజేయుచున్నారో ఆ విషయమున్నై సత్యము చెప్ప వలసి యుందురు, మరియు ఏ దస్తావేజులను, ఇతర వస్తువులను దాఖలు చేయవలసినదని కోరబడినారో వాటిని దాఖలు చేయవలసి యుందురు:

అయితే, సివిలు ప్రక్రియా స్మృతి 1908 లోని 132 మరియు 133 పరిచ్ఛేదముల క్రింది మినహాయింపులు ఈ పరిచ్ఛేదము క్రింద హాజరగుటకై చేయబడిన అభ్యర్థనలకు వర్తించును. 1908 లోని 5వ చట్టము.

(4) పైన చెప్పబడినట్టి ప్రతి పరిశీలనను, భారత శిక్షాస్మృతి యొక్క 193వ పరిచ్ఛేదము మరియు 228వ పరిచ్ఛేదపు భావములో "న్యాయిక చర్య" గ భావించవలెను. 1860 లోని 45వ చట్టము.

10. (1) దొంగిలింపబడిన, లేక శాసన విరుద్ధముగ పొందబడిన రైల్వే ఆస్తిని ఉంచుట కొరకై, లేక విక్రయించుట కొరకై ఏదేని స్థలము ఉపయోగింపబడుచున్నదని విశ్వసించుటకు బలము నందలి అధికారికి కారణమున్నచో, సోదా వారంటును జారీ చేయవలసినదని అతడు ఆ స్థలము ఉన్నట్టి ప్రాంతముపై అధికారిత కలిగిన మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేయవలెను. సోదా వారంటును జారీచేయుట.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు ఎవరికి చేయబడినదో ఆ మేజిస్ట్రేటు, తాను ఆవశ్యకమని తలచునట్టి పరిశీలనను జరిపిన పిమ్మట, ఈ క్రింద తెలిపినవి చేయుటకు బలమునందలి అధికారికి ఎవరికైనను వారంటుద్వారా ప్రాధికారము నొసగవచ్చును:-

(ఏ) ఆవశ్యకమైన సహాయముతో అట్టి స్థలమునందు ప్రవేశించుట;

(బీ) దానిని, వారంటులో నిర్దిష్టపరచిన రీతిగా సోదాచేయుట;

(సీ) దొంగిలింపబడినదని లేక శాసన విరుద్ధముగ పొందబడినదని తనకు సహేతుకముగా అనుమానము కలిగించు ఏదేని రైల్వే ఆస్తి అందులో కనుగొనబడినచో, దానిని స్వాధీనపరచుకొనుట; మరియు

(డీ) అట్టి రైల్వే ఆస్తిని మేజిస్ట్రేటు వద్దకు తీసికొనిపోవుట, లేక అపరాధిని మేజిస్ట్రేటు సమక్షమునకు తీసికొనిపోవునంత వరకు ఆ స్థలమునందే దానికి కాపలా ఉంచుట, లేక దానిని అన్యథా ఒక సురక్షిత స్థలములో ఉంచుట.

11. ఈ చట్టము క్రింద జరుపు సోదాలను, అరెస్టులను అన్నిటిని క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 క్రింద జరుపు సోదాలు మరియు అరెస్టులకు సంబంధించి, క్రమముగా ఆ స్మృతిలోగల నిబంధనల ననుసరించి చేయవలెను. సోదాలు మరియు అరెస్టులు ఎట్లు చేయవలెను. 1898 లోని 5వ చట్టము

*అధికార్లను సహాయపడవలెనని కోరుట.*

12. ఈ చట్టమును అమలుపరచుటలో బలము నందలి ఉన్నతాధికార్లకు మరియు సభ్యులకు సహాయపడుటకు ప్రభుత్వాధికార్లందరికిని, గ్రామాధికార్లందరికిని ఇందు మూలముగా అధికారమిచ్చి, అట్లు సహాయపడవలెనని వారిని కోరడమైనది.

*వాహనములు మొదలగు వాటి సముపహరణకు ఉత్తరువు వేయుటకు న్యాయస్థానమునకు గల అధికారము.*

13. ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమును విచారణ చేయు ఏ న్యాయస్థానమైనను, ఏ ఆస్తి విషయమున ఈ చట్టము క్రింద అపరాధము చేయబడినదని న్యాయస్థానమునకు రూఢియైనదో ఆ ఆస్తి సముపహరణ ద్వారా ప్రభుత్వమునకు చెందవలెనని ఉత్తరువు చేయవచ్చును మరియు అట్టి ఆస్తి ఎందున్నదో ఆ పాత్రలను, ప్యాకేజీలను, కవరింగులను మరియు ఆ ఆస్తిని చేరవేయుటలో ఉపయోగింపబడిన జంతువులను, వాహనములను మరియు ఇతర రవాణా సాధనములను సముపహరణచేయవలెనని కూడ ఉత్తరువుచేయవచ్చును.

*చట్టము ఇతర శాసనములను అధిగమించుట.*

14. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఈ చట్టమునకు అసంగతమగునదేదైనను ఉన్నప్పటికిని, ఈ చట్టపు నిబంధనలు ప్రభావము కలిగియుండును.

*జమ్మూ-కాశ్మీరులో అమలునందు లేని శాసనములకు చేయబడిన నిర్దేశములను అన్వయించుట.*

15. జమ్మూ-కాశ్మీరు రాజ్యములో అమలునందు లేని శాసనమును గూర్చి ఈ చట్టములో చేసిన ఏదేని నిర్దేశమును, ఆ రాజ్యములో - తత్సమాన శాసనమేదేని అమలులో ఉన్నచో అట్టి శాసనమును గూర్చి చేసిన నిర్దేశముగ ఆ రాజ్యమునకు సంబంధించి అన్వయించవలెను.

*రద్దు మరియు వ్యావృత్తులు. 1955 లోని 51వ చట్టము.*

16. (1) రైల్వే స్టోర్సు (శాసన విరుద్ధ స్వాధీన) చట్టము, 1955 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

(2) ఈ చట్టములో నున్నదేదియు ఇందుమూలముగా రద్దుచేయబడిన చట్టము క్రింద శిక్షింపదగు అపరాధములకు వర్తించదు, అట్టి అపరాధములను ఈ చట్టము చేయకుండిన ఎట్లో అట్లే దర్యాప్తు చేసి, విచారణ చేయవచ్చును.

*1897 లోని 10వ చట్టము.*

(3) ఉపపరిచ్ఛేదము (2) లో ప్రత్యేక విషయములను పేర్కొనుట, రద్దైన శాసనముల యొక్క ప్రభావము విషయమున సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదపు సాధారణ వర్తింపుపై ప్రతికూల ప్రభావము కలిగించునదిగ గాని, అట్టి సాధారణ వర్తింపునకు భంగము కలిగించునదిగ గాని తలచబడరాదు.